


# ప్రస్థానం

— రావిపల్లి నారాయణరావు

గడచిన సంఘటనలు - ఒకటి తర్వాత మరొకటి... తల దువ్వి స్కూలుకు పంపినప్పటి నుంచి ఉద్యోగ రీత్యా హైదరాబాద్ వెళ్ళేవరకు అమ్మనాపై చూపిన మమతానురాగాలు కొలనులోని అలల్లా నా మస్తిష్కంలో దొర్లాయి.

ఏదో స్టేషన్‌కు ముందు సిగ్నల్ కోసం ట్రైన్ ఆగినట్టుంది. అంతవరకు గతం నెమర వేసుకోవటంలో లీనమైపోయిన నేను రైలు మళ్ళీ కదలటంతో వర్తమానంలోకి వచ్చి చేతి వాచి వైపు దృష్టిని పోనిచ్చాను. టైమ్ ఎనిమిదిన్నరైంద. ఇంటి దగ్గర నుంచి తెచ్చిన టిఫిన్ బాక్సులు తెరచి కొంత

మంది భోజనాలకు ఉపక్రమించారు. మరికొందరు బెర్తుల మీద పక్కలు సర్దుకుంటున్నారు. సకాలంలో విశాఖ చేరుకోవాలని గోదావరి ఎక్స్‌ప్రెస్ చీకట్లో వాయువేగాన దూసుకుపోతోంది.

అనుకోకుండా నేనారోజు వైజాగ్ వెళ్ళవలసి వచ్చింది. 'గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో రిజర్వేషన్ దొరకటం కష్టం, జెనరల్ కంపార్టుమెంట్లో ప్రయాణం చేయటం మీ వల్ల అయేపని కాదు. విశాఖ ఎక్స్‌ప్రెస్‌లో బయల్దేరితే టైమ్‌కు అందుకోగలరో లేదో డౌట్. మావఁ గారూ! బస్సులో వెళ్ళకూడదూ?' అన్నాడు మా అల్లుడు.

'లేదల్లుడూ - బస్సు ప్రయాణం నాకు పడదు. ఎలాగో ఒకలా ట్రైన్లో వెళతావే....' అన్నాను నేను. చిన్నప్పుడు మా అమ్మ చాలా గారాబంగా పెంచింది. బలమైన టానిక్కులు పట్టింది. పుష్టికరమైన ఆహార పదార్థాలు తినిపించింది. అయితే దానికి తగిన వ్యాయామము చేయటానికి నేను శ్రద్ధ తీసుకోలేదు. అందుకేనేమో శరీరంలో కొవ్వు ఎక్కువై లావుగా తయారయాను. గుండ్రాయిలా ఆరడుగుల ఎత్తున్న నా శరీరాన్ని పైనించి కిందవరకు ఒకసారి చూసి నో.... నో... మావఁగారూ మీరు జెనరల్ కంపార్టుమెంట్ ఎక్కలేరు. ఉండండి, మా ఆఫీసర్‌తో చెప్పి ఎమర్జెన్సీ కోటాలో ఒక బెర్త్ రిలీజ్ చేయిస్తాను' అని రైల్ నిలయానికి పరిగెత్తాడు మా అల్లుడు. అలా నాకు గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో రిజర్వేషన్ దొరికింది. అయితే సైడ్ అప్పర్ బెర్త్ దొరికిందని, నా లాంటి స్థూలకాయులు పైకి ఎక్కాలంటే చాలా కష్టపడాలని అల్లుడు ముందే చెప్పాడు. డోంట్ వర్రీ అల్లుడూ, రిజర్వేషన్ కంపార్టుమెంట్లో కాలు పెట్టడానికి అవకాశం దొరి కింది కదా! ఎలాగో ఒకలా నేను అడ్జస్టవుతా.... నువ్వు దిగులు పడకు అన్నాను, సికిం ద్రాబాద్ స్టేషన్‌కు బయల్దేరుతూ.

ఎక్స్‌ప్రెస్ వరంగల్ దాటింది. నాకు కుడివైపు నున్న క్రింద బెర్తులో ఒక యువకుడు, అతనికెదుట కిటికీ ప్రక్కన ఒక పెద్దావిడ కూర్చుని ఉన్నారు. వారి సంభాషణ బట్టి ఆ యిద్దరు తల్లి కొడుకని తెలుసుకోటానికి ఎంతోసేపు పట్టలేదు. ఆ యువకుడికి ముప్పై సంవత్సరాలుంటాయి. ఆ పెద్దావిడ జీవిత కాలంలో ఆరు పుష్కరాలు దొర్లుండొచ్చు. నాతో బెర్త్ ఎక్స్‌చేంజ్‌కి ఆ యువకుడు తప్పకుండా ఒప్పుకుంటాడని మనసులో అనుకున్నాను. టాయ్‌లెట్ కెళ్ళి వస్తున్నప్పుడు అతనితో రెండు మూడు సార్లు మాటలు కలిపాను. అతని పేరు బంగారయ్య. సరదాగా మాట్లాడాడు. రియలెస్టేట్ బిజినెస్ చేస్తున్నాడట. తను, తల్లి విశాఖపట్నం ఏదో పెళ్ళికి వెళ్తున్నట్టు చెప్పాడు.

బంగారయ్య, అతని ప్రక్కన కూర్చున్న ప్యాసింజరు రాజకీయాల్లోకి దిగారు. కొందరు అప్పటికే బెర్తుల్లో శటిలైపోయారు. నిద్రపోయే ప్రయాణికులకు డిస్టర్బ్ చేస్తున్నామన్న ఆలోచన లేకుండా బంగారయ్య బడబడా మాట్లాడుతున్నాడు. పెద్ద మనుషులను తూర్పార పెడుతున్నాడు, ప్రభుత్వాన్ని దూషిస్తున్నాడు. ఏ ప్రభుత్వాన్ని ద్వేషిస్తున్నాడో ఏ వ్యక్తిని అంద లెక్కిస్తున్నాడో నేను అర్థం చేసుకోలేకపోయాను. కొందరి మాటల్లో పాయింటే ఉండదు. అందుకే నేను బంగారయ్య మాటల్లోని సారాంశాన్ని గ్రహించటానికి తల బద్దలు చేసుకోలేదు. ఇలా ప్రతి మనిషిని ద్వేషించే వారు విమర్శనల మీద విమర్శనల వర్షం కురిపిస్తారుగాని వారి కర్తవ్యాన్ని మాత్రం గుర్తుంచుకోరు. దేశం నాకేం యిచ్చింది అని అడిగేవారే కాని దేశానికి నేను చేసిన మంచి పనేమిటి అని తమకు తాము ప్రశ్నించుకునేవారు చాలా అరుదుగా కనిపిస్తారు.

టైము తొమ్మిది దాటింది. నేను భోజనం చేయలేదు. 'అయ్యా! నేను చాలా సేపటి నుంచి చూస్తున్నాను. మీరు ఏమీ తినలేదు. ఇంటి నుంచి మీరు టిఫిన్ తీసుకొచ్చినట్టు లేదు. నా బ్యాగ్‌లో అరడజను అరటి పళ్ళున్నాయి. కాదంటే బ్రెడ్, బిస్కట్లు ఉన్నాయి. మీ చాయిస్' చెప్పాడు ఎదుట సీట్లో కూర్చున్న వ్యక్తి. అతను వయసు మీరిన వాడేమి కాదు. అలాగని రెండు పదులు నిండిన యువకుడు అని చెప్పలేము. అయితే అతని సంస్కారానికి అభినందించకుండా ఉండలేకపోయాను.

'నో.... థేంక్స్, మనసు బాగులేదు. ఇప్పుడు నేనేమి తిన్లేను.... నా బ్యాగ్‌లో టిఫిన్ బాక్స్ ఉంది. వద్దంటున్నా నాలుగు పుల్కాలు కట్టింది మా కోడలు. చూద్దాం కాస్సేపు పోయాక తినగలనేమో!'

'మీ ఇష్టం.' బ్రెడ్, బిస్కట్లు లోపల సర్దేసి బ్యాగ్ జిప్పు క్లోజ్ చేశాడు, ఎదుటి సీట్లో వ్యక్తి.

'అయామ్ సారీ - మీరు నిద్రపోతారేమో, పైగా మీ ఆరోగ్యం కూడా బాగున్నట్టు లేదు' అన్నాను.

'నా ఆరోగ్యం ఎప్పుడూ యింతేలెండి, నేను ఉబ్బసం రోగంతో చాలా రోజుల నుంచి బాధపడుతున్నాను. దీనికి తోడు యీ మధ్య ప్రారంభమైన కీళ్ళ నొప్పులు కూడా నన్ను సుఖంగా బ్రతకనీయటం లేదు.... అవునూ, మీరు అప్పర్ బెర్త్ మీద పడుకోవాలేమో.....' అతను అడిగాడు.

'అవును, అదే ఆలోచిస్తున్నాను.'

'ముడుకుల నొప్పి లేకపోతే నేను యీ లోయర్ బెర్త్ మీకు యిచ్చేవాడ్ని.'

'డోంట్ వర్రీ - ఉండండి, ఆ బంగారయ్య గార్ని అడిగి చూస్తాను. ఆయనకు రెండు లోయర్ బెర్తులున్నాయి. అటువైపున్న లోయర్ బెర్త్‌లో అతని అమ్మగారు పడుకున్నా, యిటువైపున్న లోయర్ బెర్త్

## ఎవర్'టీన్' నందిత



నందితాదాస్ వైవిధ్యమయిన పాత్రల్ని ఎలా నటించి సంచలనం సృష్టిస్తుందో, పత్రికల వారికీ ప్రత్యేకమయిన స్టేట్‌మెంట్స్ ఇచ్చి మరీ సంచలనం సృష్టిస్తోంది.

మీ వయసెంత? అని అడిగిన ప్రశ్నకి బదులుగా నేను పోయేటంతవరకూ - టీన్‌నే - మీకేవన్నా అభ్యంతరమా? అని అడిగిందట. వయసు మీరనుకుంటే సరేనా?... చూసేవాళ్ళు అనుకోవాలిగా అనే ప్రశ్నకి సమాధానంగా.... 'మనమీద మనకి కాన్ఫిడెన్స్ వుంటే లోకానికీ వుంటుంది!' అంది సీరియస్‌గా. ఈ మాట పదేళ్ళ తరవాత అనమనండి చూద్దాం!

- సాయిరాం



## గిల్టీ కాంప్లెక్స్

ఈశా, కరీనా ఏదో ఫంక్షనుకి ఎటెండ య్యారు చూస్తున్నారు కదా. ఇద్దరూ మార్కెట్ లేని ఆర్టిస్ట్‌లే అయితే ఇద్దరిలోనూ సుపీరియారిటీ కాంప్లెక్స్ ఉంది అదీ విశేషం! బహుశా వాళ్ళనుకున్న స్టేజ్‌ని రీచ్‌కాకపోవడానికి ఈ కాంప్లెక్సే కారణం కావచ్చు. విశేషమేంటంటే నిన్నటివరకు ఒకరంటే మరొకరు కొట్టుకు చచ్చేవాళ్ళు ఈరోజు ఒకటయ్యామంటున్నారు. ఫ్రెండ్సమయ్యామంటున్నారు. అలాంటపుడు గిల్టీ కాంప్లెక్స్ దేనికి?

**- సాయిరాం**

నాతో మార్చుకోటానికి అతను అంగీకరిస్తాడనుకొంటాను.'

'అతనింకా నిద్రపోలేదు, ఇప్పుడే వెళ్ళి అడగండి.'

కూర్చున్న నేను లేచి బంగారయ్య దగ్గరకెళ్ళాను.

'అయ్యా! బంగారయ్యగారూ, నాకు యీ సైడ్ అప్పర్ బెర్తిచ్చారు. నా పరిస్థితి మీకు అర్ధమై ఉంటుంది. వయసు యాభై దాటింది. పైకెక్కి దిగటానికి నా శరీరం అనువుగా లేదు. ఆరడుగుల స్థూలకాయుడ్ని.... దయజేసి మీరు మన బెర్తుల ఎక్స్‌చేంజికంగీకరిస్తే మీ మేలు ఎన్నటికీ మరచిపోను' ప్రాధేయపడ్డాను.

మొహం పైకెత్తకుండా ఓరగా చూశాడు బంగారయ్య. క్షణకాలం నోరు తెరవలేదు. ఆ తర్వాత నా వైపు తిరిగాడు. అగ్ని కణాల్లా మెరిసే అతని కళ్ళు, ఆకలితో ఉన్న పులిలా కనిపించే అతని వదనం చూడగానే మయసభలోని దుర్యోధన పాత్ర తలపుకొచ్చింది.

'ఏవిఁటీ, నేను ఆ సైడప్పర్ బెర్త్ మీద పడుకోవాలా?' సోడా బుడ్డి గాస్‌లా బంగారయ్య లేచాడు.

'అవును' నెమ్మదిగా అన్నాను నేను.

'నేనెందుకు పడుకోవాలి?' అడిగాడు బంగారయ్య.

మతుండే మీరు మాట్లాడుతున్నారా - అన్న భావం ధ్వనించింది అతని మాటల్లో.

'చెప్పాను కదండీ - పైకి ఎక్కాలంటే చాలా అవస్థ పడాలని....'

'అలా అయితే పైకి ఎక్కకండి?'

'మరి-'

'ఇంతవరకు కూర్చున్నట్టు ఆ కింద సీట్లోనే కూచొండి - నష్టమేముంది?' అన్నాడు బంగారయ్య.

'నాకు నష్టమైనా పర్వాలేదు, నా వల్ల నా ఎదుట కూర్చున్న వ్యక్తికి కష్టం కలుగకూడదు.'

'ఎందుకవుతుంది?'

'నేను మీదకెళితేకదా అతను కింద పడుకోగలడు.'

'అఫ్‌కోర్స్ - రిజర్వేషన్ చేయించినప్పుడే లోయర్ బెర్త్ యివ్వమని అడిగి ఉండాల్సింది.'

'నిజమే.... బెర్తులు లేవు, నో రూమ్ అన్నారు.'

'ఇలా ట్రైన్లో అందర్నీ ఇబ్బంది పెట్టే బదులు జర్నీ పోస్టుపోన్ చేసుకోలేకపోయారా?'

'మీరన్నట్టు కొన్ని కార్యక్రమాలు వాయిదా వేసుకోలేం బంగారయ్యగారూ! ఈ రోజు మా అమ్మ వైజాగ్‌లో కాలం చేసింది. హైద్రాబాద్‌లో ఉన్న నాకు ఆవార్త చాలా ఆలశ్యంగా అందింది. రేపు ఉదయం వైజాగ్‌లో అంత్యక్రియలు జరగాల్సి ఉంది. ఈ కార్యక్రమాల్ని వాయిదే వేయగలమంటారా?'

'ఆ కథలన్నీ నాకనవసరం. ఇప్పుడు తల్లిపోయారని మీరు చెబుతున్నారు. మరో పది పదిహేను నిముషాల్లో యింకొకడొచ్చి - నాకాళ్ళు విరిగి పోయాయి, మీ అమ్మగారు పడుకున్న లోయర్ బెర్త్ ఖాళీ చేయించి నాకిప్పించండి - అని అడగొచ్చు. వీటికి అంతెక్కడ?.... ఏది ఏమైనా నా లోయర్ బెర్త్ మీకు యివ్వను - ఇవ్వలేను. అయామ్ వెరీ సారీ....' మళ్ళీ నావైపు తిరగకుండా బంగారయ్య బెర్త్ మీద పడుకుని తలవరకు దుప్పటి కప్పుకున్నాడు.

అతనంత నిర్మొహమాటంగా కుండ బద్దలు కొట్టినట్టు మాట్లాడతాడని నేనూహించలేకపోయినా. నా మనస్సు చివుక్కుమంది. కాని నా ఫీలింగ్స్ బయటకు కనబడనీయలేదు. అయినా నా ఎదుట కూర్చున్న మనిషి మనసులో నేపడే బాధను అర్ధం చేసుకున్నాడు.

'అయ్యా! మీరు ఔనంటే నేను ఈ లోయర్ బెర్త్ మీకిస్తాను. నేను మీదకు వెళ్తాను' అన్నాడు.

'వద్దండీ, కీళ్ళ నొప్పులతో మీరు పైకెక్కలేరు. ఎక్కకూడదు కూడా. మీ మంచి మనసు నేనర్ధం చేసుకోగలను. మీరేం బాధపడకండి.... మీరు ఓకే అంటే పన్నెండు గంటల వరకు ఈ సీట్లో యిలాగే కూర్చుని ఆ తర్వాత కష్టపడి పైకి వెళ్ళి పడుకుంటాను. రెండు మూడు గంటలు నిద్రపోయి కిందికి దిగిపోతా. అలా చేస్తే టాయ్‌లెట్‌కని, బాత్‌రూమ్‌కని రెండు మూడు సార్లు దిగి ఎక్కాల్సిన పని ఉండదు ఏమంటారు?'

'ఓ...కే... విత్ ప్లెజర్' అన్నాడు అతను దగ్గుతూ.

ఎదురెదురు సీట్లతో కూర్చుని మా యిద్దరం కొంత సేపు కునుకు తీశాం.

అర్ధరాత్రి లైట్లన్నీ ఆఫ్ చేశారు. అక్కడక్కడ బ్లూ లైట్లు మాత్రం వెలుగుతునే ఉన్నాయి. ఎవరి బెర్తులో వారు గుర్రు తీసి నిద్రపోతున్నారు. నేను మగత నిద్రలోకి జారుకున్నాను. టైము రెండు దాటుంటుంది. మాసైడడు బెర్తులు దాటుకుని ఎవరో ముందుకెళ్తున్నారు. మళ్ళీ వెనక్కి

వస్తున్నారు. ఆత్రుతగా తిరుగుతున్నాడా లేక కావాలనే అలా పరుగెడుతున్నాడా - మగత నిద్రలో ఉన్న నేను గ్రహించలేకపోయాను. కళ్ళు నులుపుకుని చూశాను. బంగారయ్య పడుకునే బెర్త్ ఖాళీగా ఉంది. సీట్లో సర్దుకు కూర్చుని తిన్నగా చూశాను. కంపార్టుమెంట్ చివరి బెర్త్‌లో కూచున్న కండక్టర్‌తో బంగారయ్య ఏదో చెబుతున్నాడు. దూరంగా ఉండటం వలన బంగారయ్య మాటలు వినబడటం లేదు. కాని మొహంలో కనబడ్డ ఫీలింగ్సును బట్టి బంగారయ్య ఎందుకో బాధపడుతున్నట్టు నేను గ్రహించాను. కూర్చుని ఉన్న కండక్టరు లేచి బంగారయ్యని ఫాలో అయాడు. ఆ యిద్దరు కలసి మెలకువగా ఉన్న ప్రయాణికులను ఏదో అడుగుతున్నారు. బంగారయ్య పెట్టెగాని ఎవరైనా ఎత్తుకుపోయారా అన్న అనుమానం కలిగింది. వంగి సీటు కింద చూశాను. నా బ్రీఫ్ కేసు భద్రంగా ఉంది. ఇంటి దగ్గర బయల్దేరిన హడావిడిలో దానికి లాక్ చేయలేదు. అనుమానం తీర్చుకోటానికి బ్రీఫ్‌కేస్ తెరచి చూశాను. ఒక జత డ్రెస్, స్టెతస్కోప్, బి.పీ ఆపరేటస్, సిరంజ్ కొన్ని టాబ్లెట్స్ ఏవీ చెక్కు చెదరలేదు. బ్రీఫ్‌కేస్ లాక్ చేసి సీటు కింద పెట్టాను. బంగారయ్య, ట్రైన్ కండక్టర్ మా వెనుక సీట్లలో ఉన్నవారి దగ్గరకొచ్చిన అడుగుతున్నారు.

'ఏవండీ - మీ దగ్గర బి.పి టేబ్లెట్లున్నాయా?... మెడిసిన్ బదివిన వారు ఇక్కడ ఎవరూ లేరా?' బంగారయ్య మొహం వాడిపోయింది. గొంతులో వొణుకు చోటు చేసుకుంది.

'ఈ బండిలో ఏ కంపార్టుమెంట్లోనైనా మీకు తెలిసిన డాక్టరు ఉంటే చెప్పండి.'

కండక్టర్ మాటలు నా చెవిని పడ్డాయి. 'అయ్యా! కండక్టర్‌గారూ! ఇక్కడ నేనున్నాను, అయామ్ డాక్టర్ దినకర్. ఎనీ ప్రాబ్లెమ్?' కండక్టర్ వైపు తిరిగి అడిగాను.

'మీరు డాక్టర్ దినకరా?' ట్రైన్ కండక్టర్ దగ్గర కొచ్చి నా మొహంలోకి సూటిగా చూశాడు.

'యస్ - ఎనీ డౌట్?' అన్నాను నేను.

'డౌట్ కాదండి, చార్ట్‌లో అలా లేదు.... అందుకని.'

'నిజమే, మా అమ్మ చనిపోయినట్టు మెసేజ్ రాగానే ఎమర్జన్సీ కోటాలో బెర్త్‌కు ప్రయత్నించాల్సి వచ్చింది. ఆ హడావిడిలో మా అల్లుడు రిజర్వేషన స్లిప్‌లో ఆ విషయం రాయలేదనుకుంటా.'

'ఇట్సాల్‌రైట్ డాక్టర్ - మాటల్లో పడి అసలు

## గురివిందగింజ

ఎన్ని చెప్పండి. హీరో హీరోయే. సినిమా నిర్మాణం మొదలుపెట్టేముందు హీరోయిన్‌ని ఆకాశానికి ఎత్తేస్తారు. అయితే సెట్‌లో షూటింగ్ ప్రోగ్రెస్ స్టేజీలో హీరో డామినేషన్ మొదలవుతుంది. ప్రొడ్యూసరు ప్లేటు ఫిరాయిస్తాడు. తీరా సినిమా రిలీజైన రోజుకి సదరు ప్రొడ్యూసరు హీరోగారికి సరెండర్ అయిపోతాడు. మనం చూస్తూ చూస్తూ ఇబ్బందిపెట్టలేం. అలాగని హీరోల్ని ప్రతిఘటించనూలేంగా! ఒకవిధంగా అది కరెక్టేమో! అంటోంది రాశీ రాణీ మాత్రం తక్కువతిందా?



- సాయిరాం

విషయం చెప్పలేదు. బంగారయ్య తల్లి పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. దయచేసి మీరు చూడాలి.'

'ఇటీజ్ మై డ్యూటీ - పదండి.'

నేను బ్రీఫ్ కేస్ పుచ్చుకుని, నాకు నాలుగడుగుల దూరాన లోయర్ బెర్తులో పడుకున్న బంగారయ్య తల్లి దగ్గరకెళ్ళి పరీక్ష చేశాను. బి.పీ చెక్ చేశాను. మసాజ్ చేసి ఒక యింజక్షనిచ్చాను. నా ప్రక్కన నిలబడి అంతా చూస్తున్న బంగారయ్య మొహంలో నెత్తురు చుక్కలేదు. సిగ్గు పడ్డాడేమో స్థాణువులా నిలబడి పోయాడు.

'సడన్‌గా ఆమె గుండెల్లో బాధ కలగటానికి కారణం అంజైనా పెక్టోరిస్. ఫస్టయిడ్ చేసి ఇంజక్షనిచ్చాను. గాబరా పడాల్సిన పనిలేదు. ఒకగంట అలా ఆమె నిద్రపోనివ్వండి. ఆ తర్వాత ఆమె మళ్ళీ మామ్మూలుగా లేచి కూచుంటుంది.' అన్నాను బి.పీ ఆపరేటస్ బ్రీఫ్‌కేస్‌లో పెడుతూ.

బంగారయ్య నా కాళ్ళ మీద సాష్టాంగ పడిపోయాడు.

'నేను చాలా తప్పుచేశాను సార్. చిన్న తప్పు కాదది, చాలా పెద్ద తప్పు. మీరు కోరిన చిన్న సహాయాన్ని కాదన్నాను. నేను కోరకుండా మీరు నాకు కొండంత సహాయం చేశారు. మీకు, నాకు మధ్య సంస్కారంలో ఉన్న తేడా అదే. నా కళ్ళు పొరలు కప్పాయి. డబ్బుందన్న అహం నాలో పేరుకుపోయింది. డబ్బుతో ఏదైనా కొనవచ్చు ననుకున్ననాకు కళ్ళు తెరిపించారు. క్షమించమని అడిగే అర్హత నాకు లేదు. అయినా క్షమించానని మీరు చెప్పేవరకు మీ కాళ్ళు నేను విడిచిపెట్టను' అన్నాడు బంగారయ్య.

రెండు భుజాలు పట్టుకుని బంగారయ్యను మీదకు లేపాను.

'చూడండి బంగారయ్యగారూ! మీరు నాకంటె చిన్నవారు. తెలిసో తెలియకో తప్పు చేశారు. నిజం తెలుసుకున్నారు. నాకెంతో ఆనందంగా ఉంది. ఒకటి మాత్రం మీరే కాదు, మనమంతా తెలుసుకోవలసి ఉంది - ఒకర్ని ద్వేషించటం, విమర్శించటం పనిగా పెట్టుకున్న చాలామంది కాలాన్ని వృధాపరచి వారి కర్తవ్యాన్ని మరచిపోతున్నారు, అంతే కాక అభివృద్ధి కార్య క్రమాలకు ఆటంక పరుస్తున్నారు.... అరవై డెబ్బైమంది ప్రయాణికులున్న యీ కోచ్‌లో ఒకరికొకరు సహాయపడాలన్న ఉద్దేశం మనకి లేనప్పుడు కోట్లాది జనాభాగల దేశంలో మనమేం సాధించగలం? - ఇదే ప్రశ్న వేసుకుని మన ధర్మాన్ని మనం నెరవేర్చుకున్నప్పుడే దేశ పురోభివృద్ధి సాధ్యపడుతుంది' అన్నాను.

మా మాటల్లో చాలా టైమ్ గడిచిపోయింది బంగారయ్య తల్లి లేచి కూర్చుంది. కండక్టర్, అక్కడ కూర్చున్న ప్రయాణికులు నన్ను అభినందించారు. నా రెండు చేతులు గట్టిగా పట్టుకుని కొన్ని క్షణాలు అలాగే నిలబడిపోయాడు బంగారయ్య. అతని కనుకొలకుల్లో నీళ్ళు పేరుకున్నాయి. ఆనందంతో అతను నన్ను కౌగలించుకున్నాడు.

గోదావరి ఎక్స్‌ప్రెస్ పది నిముషాలు ముందుగా విశాఖపట్నం చేరుకుంది. అందువలన మా అమ్మ అంత్యక్రియలకు ఎటువంటి అంతరాయం కలుగలేదు.

❋